




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 311 | కర్నూలు | గురువారం డిసెంబర్ 11 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## దీపావళికి ప్రపంచవ్యాప్త గుర్తింపు: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 10(శ్రీచక్ర) : దీపావళిని యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ పండగకు ఈ హోదా దక్కడంపై భారత దేశ ప్రజలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజలంతా సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారన్నారు. ఈ పండగ.. ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందిందని ఆయన పేర్కొ?న్నారు. దీపావళికి ఈ హోదా దక్కడంపై బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. ఈ పండగ.. మన సంస్కృతి, నైతికతలకు చాలా దగ్గరి సంబంధం కలిగి ఉంటుందని చెప్పారు. ఇది మన నాగరికతకు ఆత్మ వంటిదని ఆయన అభివర్ణించారు. ఈ పండగ ధర్మాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. యునెస్కో జాబితాలో చేరడం వల్ల ఈ పండగ మరింత ప్రజాదరణ పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీరాముడి ఆదర్శాలు మనకు శాశ్వతంగా మార్గనిర్దేశనం చేస్తుంటాయని ఈ సందర్భంగా ప్రధాని మోదీ వివరించారు.ఇక ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఎంతో ఇష్టంగా జరుపుకునే దీపావళి పండగను యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చడంపై భారత ఉవరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సైతం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ పండగను యునెస్కో జాబితాలో చేర్చడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది పండగ ప్రపంచ గుర్తింపు పొందిందని తెలిపారు. ఇది ప్రతీ భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. దీపావళి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని.. ఇది దేశాన్ని ఏకం చేసే.. ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించే నాగరికతగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అభివర్ణించారు. భారతదేశ బహుళ సాంస్కృతిక, సామాజిక ఐక్యతను సూచిస్తుందని తెలిపారు. అదే సమయంలో ఆశ, సామంస్యం, చీకటిపై కాంతి విజయంగా దీపావళిని ఆయన పేర్కొన్నారు. అధర్మంపై ధర్మం యొక్క శాశ్వత సందేశాన్ని కూడా ఇది తెలియజేస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ వివరించా రు

## ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు

**అప్పుల రీ షెడ్యూల్‌తో వడ్డీ భారం తగ్గే ఛాన్స్**
**వృద్ధిరేటు పెంచేందుకు అవసరమైన చర్యలు**
**గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర పెరిగిన ధాన్యం కొనుగోళ్లు**
**ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**




అమరావతి,డిసెంబర్10(శ్రీచక్ర) ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లలైను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంచేశారు. అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బ్జడెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే' అని చంద్రబాబు అన్నారు.మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ పక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## పల్లెలే దేశానికి వెన్నెముక

**అధికారుల పనితీరుతోపే గ్రామాల పటిష్టం**
**ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నా**
**ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు**
**ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం**
**పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటి సిఎం పవన్**



అమరావతి,డిసెంబర్10 : పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు.

## వడ్డమాను గ్రమంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్

**మంత్రి నారాయణకు రైతుల అంగీకారం**



అమరావతి,డిసెంబర్10 (శ్రీచక్ర) రాజధాని అమరావతిలోని తుళ్లూరు మండలంలో మంత్రి నారాయణ బుధవారం పర్యటించారు. వడ్డమాను గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు రైతులు అంగీకారం తెలిపారు. అయితే కౌలు ప్యాకేజీ పెంచాలని మంత్రికి రైతులు వినతి చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ పాసుపుస్తకాలను మంత్రి నారాయణకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏడు గ్రామాల్లో 16.666 వేల పైచిలుకు భూమి అవసరమన్నారు. 2014 -19 లో రాజధాని రైతుల సలహాలతో పాలసీ నిర్ణయించామని.. అదే విధంగా రైతులతో చర్చించి వారి నిర్ణయాల ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ప్రభుత్వం మారటం వలన గత ప్రభుత్వం కేసుల వల్ల జాప్యం జరిగిందన్నారు. తమ పరిధిలో చేయగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైన్లు సరి చేయమని రైతులు కోరారని.. అది పూర్తి చేస్తామని చెప్పారు. 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని తెలిపారు. ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. వడ్డమాను గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతులు ఏ విధంగా అడిగితే అలా అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## కడప మేయర్ సురేశ్ బాబుకు చుక్కెదురు

**ఎన్నిక జరపవద్దన్న పిటిషన్ కొట్టివేత**
**యథావిధిగా నేడు కడప మేరయర్ ఎన్నిక**

అమరావతి,డిసెంబర్10 (శ్రీచక్ర) : కడప మాజీ మేయర్ కె.సురేష్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కడప మేయర్ ఎన్నిక నిర్వహణ కోసం ఈనెల 4న రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీచేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ సురేష్ బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయం వెల్లడించింది. మేయర్‌గా తనను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా నోటిఫికేషన్ జారీచేయడం చట్ట విరుద్ధమంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి గడువు 2026 మార్చిలో ముగుస్తుందన్నారు. కాలపరిమితి ముగియడానికి ఆరు నెలల ముందు ఎన్నిక నిర్వహించడానికి పురపాలక చట్టం నిబంధనలు అనుమతించవన్నారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని పక్రియను నిలువరించాలని కోరారు. ఆరు నెలల ముందు ఎన్నిక నిర్వహించకూడదనే నిబంధన మేయర్ పదవి విషయంలో వర్తించదని ఎస్ఈసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. సభ్యుడి విషయంలో ఆ నిబంధన చెల్లుబాటు అవుతుందన్నారు. మేయర్ ఎన్నిక పరోక్ష ఎన్నిక అని తెలిపారు. పక్రియను నిలువరించొద్దని కోరారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయస్థానం సురేష్ బాబు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే.

## తిరుమలలో దుపట్టా మోసం

**దర్యాప్తు ప్రారంభించిన ఎసిబి**
**విరుద్ధంగా వ్యవహరించిన నాటి మండలి**
**మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

తిరుపతి,డిసెంబర్10(శ్రీచక్ర) : తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.



ఓ జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంత మంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు. ఈ మోసం ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికులతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది, ఏం చేశారో నిజాలు తెలుస్తున్నాయి. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు.

## 15లోగా స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి

**అధికారుల ఆదేశాలు జారీ**

అమరావతి,డిసెంబర్10 (శ్రీచక్ర) క్యూ ఆర్ కోడ్‌తో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను ఈ నెల 15లోగా తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.గడువులోగా తీసుకోకపోతే మిగిలిన కార్డులను కమిషనరేట్‌కు తిరిగి పంపిస్తారని అధికారులు స్పష్టం చేశారు. దీంతో పలువురు రేషన్ కార్డుదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని.. కార్డులు కావాల్సిన వాళ్లు దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో రూ.200 చెల్లించి.. తమ పూర్తి అడ్రస్ ఇచ్చి దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని అధికారులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. రేషన్ కార్డులు, రైస్ పంపిణీ విషయంలో కొత్త సంస్కరణలు తీసుకొస్తోంది. ముఖ్యంగా రేషన్ పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకత కోసం స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది.

శ్రీచక్ర
గురువారం డిసెంబర్ 11 2025

# చంద్ర బాబు 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటి కరణ చేయడం దారుణం

## వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని





కల్లూరు, డిసెంబర్ 10 (శ్రీచక్ర): మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పాణ్యం నియోజకవర్గం లోని ప్రజల నుండి 60వేల సంతకాల పత్రాలను కల్లూరు అర్బన్ లో పాణ్యం మాజీ కాటసాని రాంభూపాల్ రెడ్డి కల్లూరులోని నివాసం నుండి నంద్యాల జిల్లా హెడ్ కోటర్కు బొలెరో వాహనంలో బుధవారం జెండా ఊపి సాగనంపిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి. కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూజగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణంమని తెలిపారు.వైయస్ జగన్ ఆదేశాలమేరకు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కోటి సంతకాల సేకరణ ఓ ఉద్యమం లా పాణ్యం నియోజకవర్గంలో చేశామని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపించింది. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతికంగా ఈ పోరాటం చేశాం. పాణ్యం 60 వేలమందితో సంతకాల సేకరణ చేశాం. 15 సోమవారం గవర్నర్ కు అందిస్తాం. జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఈ నిర్ణయం. యువతకు నిరుద్యోగ భృతి కోసం యువత మేలుకో కార్యక్రమం కూడా చేశాం. ఎన్నికల్లో 25లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. మా హయాంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాము..ప్రవేటు రంగం లో 22కెవి సబ్ స్టేషన్ లో వైస్సార్సీపీ చెందిన సానుభూతి పరులను తీసేసారు. మంచీమందు మందు ఇచ్చి తాగండి అని చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటు. కూటమి హయాంలో గ్రామల్లో మద్యం ఎరులై పరుతుంది. కాటసాని రాంభూపాల్ రెడ్డిపై అబండాలు వేయడం తగదు. వైస్సార్సీపీ నాయకులకు పనులు చేయొదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రమాణం చేసిన వారే ఇలా మాట్లాడటం బాధాకరం. కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, మండల నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**డార్మెటరీ, టాయిలెట్ లలో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలి**
**షాపుల్లో గడువు ముగిసిన వస్తువులు, ఎమ్మార్పీ ధర కు మించి వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**
**ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, డిసెంబర్ 10 (శ్రీచక్ర): ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కర్నూలు ఆర్టీసీ బస్ స్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేశారు..ఈ సందర్భంగా బస్టాండ్ లోని రిజర్వేషన్ కౌంటర్, టాయిలెట్స్, డార్మిటరీ, ఉచిత త్రాగు నీరు, షాపులు, హోటల్ లు, నిఘా ఒ భద్రత విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.బస్ స్టాండ్ ఎంట్రన్స్ ప్రాంగణంలో పై కప్పు పెచ్చులు ఊడిపోవడాన్ని గమనించి, ప్రమాదాలు జరుగక ముందే త్వరితగతిన మరమ్మతులు చేపట్టి బాగు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు.టాయిలెట్ లను పరిశీలిస్తూ మెయింటెనెన్స్ బాగుందని, అయినప్పటికీ మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా టాయిలెట్ ఎంట్రన్స్ వద్ద డోర్ ఏర్పాటు చేయడంతో పాటు పెయింటింగ్ వేయించాలని కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర డార్మిటరీ నిర్వహణ సరిగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..డార్మిటరీ శుభ్రంగా లేదని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా శుభ్రత పాటించాలని, ప్రయాణీకులతో గౌరవంగా మాట్లాడాలని కలెక్టర్ డార్మిటరీ సిబ్బందిని ఆదేశించారు..అనంతరం బస్ కండక్టర్ల కు సంబంధించిన ఎర్నింగ్ సెక్షన్ రికార్డు రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. బస్ స్టాండ్‌లో ఏర్పాటు చేసిన త్రాగునీటి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ, నీటిని తాగి చూశారు.. త్రాగునీటి కేంద్రం వెనుకభాగం నుండి చెడు వాసన వస్తోందని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో ఉన్న షాపులు, హోటళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా షాపుల్లో అమ్ముతున్న వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు వంటి ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌పై గడువు తేదీలు ఉన్నాయో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు. గడువు ముగిసిన వస్తువులను అమ్మడం, అలాగే ఎంఆర్పీ ధర కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షాపు యజమానులను గట్టిగా హెచ్చరించారు. హోటల్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడే అల్పాహారం చేస్తున్న ప్రయాణికులతో మాట్లాడారు. “అల్పాహారం ఎలా ఉంది? రుచిగా ఉందా లేదా?” అని అడిగి ప్రయాణికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. హోటల్ నిర్వహణలో శుభ్రత ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన నూనెను ఉపయోగించాలని, అలాగే అధిక ధరలకు అమ్మిన పక్షంలో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజా రవాణా భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కలెక్టర్ బస్సు డిపోలోని నిఘా మరియు భద్రతా విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.. డిపోలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది డ్రైవర్లు మద్యం సేవించారా లేదా అనే దాని బ్రీత్ అనలైజర్ ద్వారా క్షుణ్ణంగా చెక్ చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.. డిపో ప్రవేశద్వారం వద్ద మ్యాన్‌హోల్ తెరిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే దాన్ని మూసివేయడంతో పాటు పరిసరాల్లోని డ్రైనేజ్‌ను తక్షణమే శుభ్రం చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అనంతరం డీజిల్ నిల్వ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్, డీజిల్ యొక్క సాంద్రత (ఆవనిబతిబిఎ) మరియు ఉష్ణోగ్రత (౧వఎజూవతీజీబిబీతీవ) ను స్వయంగా పరిశీలించారు. ఇంధన నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..×స్త్రీ శక్తి పథకం ప్రయోజనాలపై ప్రయాణికుల ప్రశంసలుస్త్రీ శక్తి పథకం అమలు ద్వారా ప్రజలకు ఏ విధంగా లాభం చేకూరుతుందో తెలుసుకునేందుకు కలెక్టర్ కర్నూలు – నంద్యాల సర్వీస్ బస్సులోకి ప్రవేశించి ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.. అదే విధంగా బస్సులో శుభ్రత, ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారా వంటి అంశాలపై కలెక్టర్ ప్రయాణికులను ఆరా తీశారు.. స్త్రీ శక్తి పథకం ద్వారా మంచి లబ్ధి చేకూరుతోందని, బస్ స్టాండ్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని ప్రయాణికులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిపో మేనేజర్ లు , ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలి

**సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలి:జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



కర్నూలు, డిసెంబర్ 10 (శ్రీచక్ర): ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని, సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు.బుధవారం కల్లూరు మండలం నన్నూరు గ్రామ సచివాలయాన్ని, సక్షం అంగన్వాడీ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా సచివాలయంలో మూమెంట్ రిజిస్టర్, హాజరు వట్టిక తదితర కార్యాలయ సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు, సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సేవల స్థాయి గురించి సిబ్బందితో ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరవ్వాలని జేసీ ఆదేశించారు. ప్రజలను సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు. సేవలకు సంబంధించి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని సూచించారు. ఆ తరువాత గ్రామంలోని సక్షం అంగన్వాడి కేంద్రాన్ని కూడా ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడిలో నిర్వహణ, పిల్లలకు అందుతున్న ఆహారం, పోషణ ప్రణాళికల అమలుపై సమగ్రంగా పరిశీలించారు. పోషణ యాప్‌లో నమోదు చేసిన వివరాలు, రికార్డులు, హాజరు సమాచారం, పంపిణీ ప్రక్రియను కూడా పరిశీలించారు. పిల్లలకు సరైన పోషకాహారాన్ని తప్పనిసరిగా అందించాలని, అంగన్వాడి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, గర్భిణీ స్త్రీలకు టేక్ హోమ్ రేషన్‌ను సక్రమంగా, ఏ లోపాలు లేకుండా అందించాలని జాయింట్ కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

## నంద్యాలలో భద్ర పరిచిన కోటి సంతకాల బాక్సులు



నంద్యాల. డిసెంబర్ 10 (శ్రీచక్ర): నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నంద్యాల జిల్లాకు సంబంధించిన ఏడు నియోజకవర్గాల మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన సంతకాలను నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో చేరవేసి భద్రపరిచారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సేకరించిన సంతకాలు ఏడు నియోజకవర్గాలకు సంబంధించి పాణ్యం, నంద్యాల, డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ, శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల లో ప్రజల నుండి ఒక్కొక్క నియోజకవర్గానికి 60వేల సంతకాల బాక్సులను నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నంద్యాల పార్టీ కార్యాలయానికి చేరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్, వైయస్సార్సీపి కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మృతదేహానికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు



మంత్రాలయం , డిసెంబర్ 10,(శ్రీచక్ర) : మంత్రాలయం టీడీపీ కార్యకర్త గుడిసే రాజన్న తండ్రి గుడిసే భీమయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఈ విషయాన్ని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలు మేరకు మంత్రాలయం టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు , ఎంపిటిసి మేకల వెంకటేష్ ,హైస్కూల్ చైర్మన్ నరసింహులు , రాఘవేంద్ర, గుడిసే రాజన్న ఇంటికి వెళ్ళి మృతి చెందిన గుడిసే భీమయ్య మృతదేహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు .,అనంతరం వారు మాట్లాడుతూ, టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి వారి కుటుంబానికి అండగా ఉంటారని, ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం అంత్యక్రియలకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్ రెడ్డి , రఘు తదితరులు ఉన్నారు.

## టీజీపీ చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పద్మనాభ రెడ్డి వర్ధంతి వేడుకలు

**మానసిక వికలాంగులకు స్వీట్లు అన్నదానం.**

శిరివెళ్ళ.(శ్రీచక్ర) మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సి .పద్మనాభరెడ్డి 13వ వర్ధంతి వేడుకలను తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి బుధవారం ఘనంగా నిర్వహించారు. దివంగత మాజీ ఎంపీటీసీ ప్రముఖ పెద్దలు అయినటువంటి చెన్నా రెడ్డి పద్మనాభ రెడ్డి సమాధి వద్ద ఆయన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వర్ధంతి వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం మానసిక వికలాంగుల పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిజిపి చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి దివంగత పద్మానాభ రెడ్డి విలువలు విశ్వసనీయత మాట తప్పని మడమ తిప్పని ప్రజల మనిషిగా నేటికీ ప్రజల హృదయాల కుటుంబ సభ్యులలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నా రెడ్డి శివ లక్ష్మమ్మ నీటి సంఘం చైర్మన్ చేన్నారెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, డాక్టర్ హిమజా రెడ్డి



కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## రిలే దీక్షకు మద్దతు తెలపాలని వైసీపీ నేతను కోరిన బియస్ యస్ నాయకులు



మంత్రాలయం , డిసెంబర్ 10,(శ్రీచక్ర) : ఆదోని జిల్లా కోసం బియస్ యస్ పార్టీ , ఆదోని సాధన సమితి జేఏసీ అధ్వర్యంలో ఈ నెల 12 న మంత్రాలయం లో చేపట్టనున్న రిలే దీక్షకు తమకు మద్దతు తెలిపాలని ఆదోని సాధన సమితి జేఏసీ నాయకులు స్వామినాథం, ఆదములు కర్నూలు జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డికి బుధవారం ఎమ్మిగనూరులోని భీమ నిలయం లో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా కొరకు వైఎస్ఆర్సిపి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. ప్రజా సౌలభ్యం కోసం ఆదోని జిల్లా సాధించేంతవరకు ఉద్యమాలలో భాగస్వాములు కావాలన్నారు.

# అన్నా క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందుల.,



మార్కాపురం,డిసెంబర్ 10: శ్రీ చక్ర మార్కాపురం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను బుధవారం న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల అన్నా క్యాంటీన్ ను ఆయన పరిశీలించి క్యాంటీన్లో వారికి అన్నాన్ని వడ్డించారు. భోజనం చేసేవారిని అడిగి భోజనం రుచిగా ఉందా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్, కార్యదర్శి రంగస్వామి గౌడ్,దుర్గేష్ రెడ్డి తదితరులు ఉన్నారు..

# ఎన్ఎస్ లా కళాశాలలో హ్యూమన్ రైట్స్ దినోత్సవం



మార్కాపురం డిసెంబర్ 10 శ్రీ చక్ర మార్కాపురం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోనయ్య గ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థుల ఉద్దేశించి మానవ హక్కులు చట్టాలు గురించి వాటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు ఏవిధంగా వారి మానవ హక్కుల భంగం కలిగినప్పుడు ఎలాంటి చట్టాలు ఉన్నాయి వాటిని ఏ విధంగా సద్వినియోగ పరుచుకోవచ్చుమానవుల హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ప్రభుత్వం ఎలాంటి చట్టాలను చేసిందని విషయాలపై చక్కగా విద్యార్థుల ఉద్దేశించి వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో రమేష్ నాయక్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కలపాలి

**ఏపిఐఐసి మాజీ చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి.**



మార్కాపురం డిసెంబర్ 10 శ్రీ చక్రమార్కాపురం ఒంగోలు కలెక్టర్ ఆఫీసు లో డిప్యూటీ కలెక్టర్ ని కలిసి, నూతనంగా ఏర్పాటు చేయబోయే మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కలపాలని ఏపీఐఐసీ మాజీ చైర్మన్మార్కాపురం మాజీ శాసనసభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు ధర్మానాయక్ పాల్గొన్నారు.

# వంతలను పరామర్శించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు పాదర్తి



మార్కాపురండిసెంబర్10 శ్రీ చక్రమార్కాపురం బిజెపి సీనియర్ నాయకులు మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణా ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకొని ఇంటి వద్ద ఉన్నబొంతలకృష్ణనుపరామర్శించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు, పాదర్తి ఆంజనేయులు మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి గోళ్ళ సతీష్ కుమార్

# మోడల్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్ విజన్ 1 కార్యాచరణ ప్రణాళిక పై శిక్షణ

మార్కాపురం,డిసెంబర్ 10: శ్రీ చక్రమార్కాపురం మండలం మహిళా సమైక్య మోడల్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్ గా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మండలాన్ని మోడల్ గా ఎంచుకొని పనిచేయుట లో భాగంగా విజన్ మోడ్యూల్ -1 రెండవ రోజు శిక్షణ కార్యక్రమం లో మండల సమాఖ్య ఈసీ సభ్యులకు సభ్యురాలు యొక్క వ్యక్తిగతము గా, కుటుంబ పరం గా మరియు గ్రామ పరం గా ఇప్పటి వరకు సంఘం ద్వారా వారి వారి జీవితాల్లో వచ్చిన మార్పులు, పొందిన ప్రయోజనాలు, సాధించిన విజయాలు,సమకూర్చుకున్న ఆస్తులు,రాబోవు ఐదు సంవత్సరాల లో ఇంకా ఎలా మరింత అభివృద్ధి చెందాలో అంశాలపై ఈ రోజుశిక్షణ కార్యక్రమం లో అందరూ ఈసీ సభ్యులు టీమ్ లు గా ఏర్పడి ఒకరికొకరికిచర్చద్వారా తెలుసుకోవటం జరిగిందని తెలియజేశారు. ఈరోజు జరిగిన శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా నీల కంట





రెడ్డి,డీపీఎం ఐబీ కుందురు లక్ష్మీరెడ్డి విచ్చేసి నిన్న ఈరోజు జరిగిన శిక్షణ గురించి ఎమ్ ఈసీ సభ్యులను అడిగి తెలుసుకొని అన్ని అంశాలు చక్కగా నేర్చుకోవాలని తెలిపారు. ఈసీ సభ్యులు తయారు చేసుకోన్న మోడల్ గ్రామ కళను చరట్లద్వారా వివరించగా ఈసీ సభ్యులను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపిఎం పిచ్చయ్య మండల అధ్యక్షురాలు సువార్తమ్మ.,ఎస్ మేనేజర్ సులోచన,సీసీలు.గోపాలరెడ్డి, నాగయ్య,మనోకుమారి. వెంకటేశ్వర్ల,అకౌంటెంట్ నాగమణి,వివో ఏలు గ్రామ సంఘ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ఎస్. జే. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు**

**నార్కోటిక్స్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మూర్తి**

కోఠి, డిసెంబర్ 10 (శ్రీచక్ర): సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ మరియు ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని కోఠిలో తెలంగాణా సరస్వత పరిషత్ లో ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణా డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్, నార్కోటిక్స్ అడిషనల్ ఎస్పీ క్రిష్ణ మూర్తి , డీఎస్పీ సైదులు, ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, ప్రోగ్రెసివ్ సైకాలాజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ప్రముఖ సైకాలజిస్ట్ డా. హిప్నో పద్మా కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ కృష్ణ మూర్తి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మత్తుకు యువత బలి కాకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను అడిగే ముందు మన బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తుకు భానిసైనా వారు క్షనికావేశంలో తమ విలువైన జీవితాలు నాశనం చేసుకొని తీరని నష్టాన్ని మిగిల్చి పోతున్నారని అన్నారు. సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ తన కోసం, తన కుటుంబం కోసం కాకుండా సమాజం కోసం, దేశం కోసం ముందుకు వచ్చి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. విజయ్ కుమార్ కు సంబంధించిన ఆల్బమ్ పరిశీలించి అభినందనలు తెలిపారు. ప్రముఖ సైకాలాజిస్ట్ డాక్టర్.



హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత ఎలా నడుచుకోవాలో వారి హక్కులతో పాటు వారి బాధ్యతలు, విధులు గురించి వివరించారు. అమ్మాయిలు, అబ్బాయిల బంగారు భవిష్యత్ కు భాటలు వేయడానికి తల్లిదండ్రులు ఎలాంటి క్రమశిక్షణ నేర్పించాలో వివరించారు. అనంతరం ఎస్. జే. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకుని అందరికీ అభినందనలు తెలిపారు. జాతి, కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయ, లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం ప్రతి ఒక్కరూ సమానులే అని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలని డా. కొప్పుల విజయ్ పేర్కొన్నారు. ఎవరికైనా తమ హక్కులకు ఉల్లంఘన జరిగితే చట్టభద్ధంగా, న్యాయబద్దంగా వారికి రక్షణ కల్పిస్తామని న్యాయవాదులు కొప్పుల విజయ్ కుమార్, కదారి రమేష్ తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన వారిని ప్రోత్సాహిస్తూ డా. ఏ. పి. జే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ డా. హన్మ గౌడ్, నేషనల్ చీఫ్ సెక్రటరీ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు, నేషనల్ బోర్డు డైరెక్టర్ కొప్పుల రవిబాబు, ముఖ్య సలహాదారులు డా. మార్గం విజయ్ పటేల్, షేక్. అమీర్ హుస్సేన్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపల్లి తిరుమల రావు, వర్కింగ్ కమిటీ చైర్మన్ డా. సంపత్ గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, న్యాయవాది బాలేకర్ సుజిత్ కుమార్, మెట్టు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సమాచార హక్కు రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డా. సాప పందరి, డైరెక్టర్ మాలేపు నారాయణ, నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ బోయిని శ్రీధర్, కొప్పుల మనోజ్ కుమార్, అంబడిపూడి మారుతీ శర్మ, మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ను నెల్లూరు జిల్లా లో కలపాలి...,

**ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్ గాంధీ బొమ్మ వద్ద నిరసన...,**

**బిజెపి,టిడిపి,పించన్ల సంఘం,బీసీ నాయకుల మద్దతుతో శాంతియుతంగా నిరసన...,**

కోట: డిసెంబర్10 (శ్రీ చక్ర): గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని లేదా గూడును ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న నినాదంతో బుధవారం కోట మండలం విద్యానగర్ గాంధీ బొమ్మ వద్ద చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిరసన కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించారు. స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు వారి శ్రీమతి ముప్పవరపు ఆదిలక్ష్మి గార్ల పేరిట ఏర్పాటైన ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం ను ఆ సంస్థ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ నిర్వహించారు. గూడూరు ను తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ప్రజలు నాయకులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ లకు వెళ్లాలన్న చాలా వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారని లీలా మోహన్ కృష్ణ అన్నారు. నెల్లూరు జిల్లాతో గూడూరుకు ఎంతో అనుబంధం ఉందని ఆ అనుబంధాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడదీసే ప్రయత్నం చేసిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కందుకూరు కు ఒక న్యాయం గాను గూడూరు నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేశారని తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు అనే



నినాదంతో తాము ఆందోళన చేపడుతున్నామని ఈ కార్యక్రమం అంచెలంచెలుగా ఉధృతం చేస్తామని లీలా మోహన్ కృష్ణ అన్నారు.గూడూరు ను తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గూడూరు నెల్లూరులో కలపాలి లేదా ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ఆయన కోరారు.తెలుగుదేశం పార్టీ నేతలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గూడూరు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ఈ ప్రాంత ప్రజానీకానికి గూడూరు నెల్లూరులో కలిపేలా చర్యలు తీసుకుంటామని తమ ప్రభుత్వం రాగానే ఆ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని నాయకులకు ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రభుత్వం వచ్చి రెండో సంవత్సరం జరుగుతున్న ఆ విషయం పట్టించు కోక పోవడం విచారకరమన్నారు.ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు ఈ ప్రాంత నాయకులు ప్లే కార్డ్స్ ధరించి గాంధీ బొమ్మ వద్ద తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు అనే నినాదాలతో ఆందోళన చేపట్టారు సుమారు గంటసేపు జరిగిన ఈ ఆందోళన కారణంగా విద్యానగర్లో కొంతసేపు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సారంగం రమేష్ బాబు,ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు. లీలా. మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, పెన్షనర్ల సంఘం నాయకులు పెన్షనర్ల సంఘం నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఆవుల. సుబ్బయ్య,గూడూరు డివిజన్ బీసీ సంఘం అధ్యక్షులు వెంపులూరి. బాబురావు,టిడిపి నాయకులు ధనయ్య,బూచి గ్రామ ప్రజలు, విద్యార్థులు,మహిళలు, పాల్గొన్నారు

# మానవ హక్కుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కాపాడాల్సిన బాధ్యత కమిషన్ దే :న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి

కర్నూలు లీగల్, డిసెంబర్ 10 ( శ్రీ చక్ర ): ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కాపాడాల్సిన బాధ్యత మానవ హక్కుల కమిషన్ దేనని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి అన్నారు. బుధవారం కర్నూలు బి.క్యాంపులోని క్లస్టర్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో పౌర, రాజకీయ, హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒప్పందంపై అవగాహన కల్పించడానికి 1948వ సంవత్సరం నుండి ఏటా డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నా మని అన్నారు. ఈ ఏడాది మానవ హక్కులు- మన రోజు వారి అవసరాలు అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం డిప్యూటీ లీగల్ ఎయిడ్





డిఫేన్స్ కౌన్సెల్ శివ రామచంద్రరావు మాట్లాడుతూ వ్యక్తులకు మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు మానవ హక్కుల కమిషన్ను ఎలా సంప్రదించాలి అక్కడ ఎలా న్యాయం పొందాలో విద్యార్థులకు వివరించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంపై పెట్టిన వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు న్యాయమూర్తి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ రాయపాటి శ్రీనివాసులు, క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, ప్రొఫెసర్స్ ఎల్లా కృష్ణ, సవితారెడ్డి, నాగార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మిస్సింగ్ కేసును 24 గంటలలో చెందించిన రాంబిల్లి పోలీసులు






రాంబిల్లి, డిసెంబరు 10(శ్రీ చక్ర):అనకావల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని పంచదార్ల (బీసిటీ) పాఠశాల నుండి మంగళవారం మధ్యాహ్నం సుమారు 1:30 గంటలకు బయటికి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థులను పోలీసులు విజయవంతంగా గుర్తించారు.విద్యార్థులు కనిపించకపోవడంతో రాంబిల్లి పోలీసు శాఖ వెంటనే గాలింపు చర్యలను ప్రారంభించింది. నిరంతర అన్వేషణ, ప్రత్యేక బృందాల పహారా చర్యలు, పరిసర ప్రాంతాల్లో సోదాలు చేపట్టిన నేపథ్యంలో, బుధవారం ఉదయం సుమారు 10:30 గంటలకు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం వద్ద విద్యార్థులను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.గుర్తించిన అనంతరం, విద్యార్థులను చట్టపరమైన విధానాలు పూర్తి చేసి, వారి తల్లిదండ్రుల అధీనంలోకి అవ్పగించినట్లు రాంబిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.విద్యార్థులు పూర్తిగా సురక్షితంగా ఉన్నారని, పాఠశాల మరియు తల్లిదండ్రులకు సమాచారం అందించబడినట్లు పేర్కొన్నారు.

## గంజాయికి బానిసలు అయిన విద్యార్థులు 6కేజీ గంజాయి స్వాధీనం



మాకవరపాలెం, డిసెంబరు 10(శ్రీ చక్ర):మాకవరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 6 కిలోల గంజాయి రవాణా చేస్తుండగా పోలీసులు దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రవాణా కోసం ఉపయోగించిన బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనతో యువతలో గంజాయి వ్యసనం ఎలా పెరుగుతోందో మరొక్కసారి బయటపడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు... వివరాలు వెల్లడించిన నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ తెలిపారు

## పొగాకు సాగు లో యాజమాన్య పద్ధతులను పాటించాలి...




జీలుగుమిల్లి డిసెంబర్ 10 ( శ్రీ చక్ర)పొగాకు సాగు లో యాజమాన్య పద్ధతులను పాటించాలని సి టి ఆర్ ఐ హెడ్ వై వి సుబ్బయ్య రైతులకు సూచించారు. బుధవారం స్థానిక జీలుగుమిల్లి సిటిఆర్ఐ కార్యాలయం లో పొగాకు సాగు లో అవలంభించాల్సిన సాంకేతిక వినియోగం, వివిధ టెక్నాలజీల పై రైతులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర తేలిక ప్రాంత నేలల్లో ఎఫ్ సి జె 11 నవీన సాగు లో ఉత్తమ నాణ్యత కు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.అనంతరం షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక లో భాగంగా 100 మంది రైతులకు ప్రో ట్రే లతో పాటు మీడియా ప్రెస్సింగ్ కిట్ లను అందించారు.ఈ కార్యక్రమంలో ఫామ్ మేనేజర్ టి. రమేష్,సిబ్బంది ఏ.ప్రభు, శ్రీనివాసరావు,సుధాకర్,అన్నపూర్ణ, దుర్గారావు,పలువురు పొగాకు రైతులు పాల్గొన్నారు...

# గూడూరులో కోటి సంతకాల పత్రాల అందజేత కార్యక్రమం...,

### ఎమ్మెల్సీ,నియోజకవర్గ ఇంచార్జి మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో కోటి సంతకాల పత్రాలు అందజేత...,



కోట :డిసెంబర్10(శ్రీ చక్ర):ప్రభుత్వమెడికల్‌కాలేజీలప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గనీలో సేకరించిన పరిధిలోని ఆరు మండలాల సంతకాల పత్రాలను బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయనికి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ,గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మేరిగ. మురళీధర్ ఆధ్వర్యంలో పంపించడం జరిగింది.ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు జనహృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019- 2024 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు కట్టించడం జరిగింది.అందులో ఏడు కాలేజీలను పూర్తి చేసి క్లాసులు కూడా ప్రారంభించడం జరిగింది.ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం జరుగుతూ ఉంది దీన్ని మా నాయకులు జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోటి సంతకాల ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగింది.మా నాయకుని పిలుపుమేరకు అన్ని మండలాల అధ్యక్షులు సహకారంతో సీనియర్ నాయకులు అన్ని మండలాల మండల కమిటీ నాయకులు జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని గూడూర్ నియోజకవర్గంలో దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఈరోజు గూడూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు జండా ఊపి నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించడం జరుగుతుంది.ఈ కోటి సంతకాల ఉద్యమానికి సహకరించిన అన్ని గ్రామాల నాయకులకు మరియు ముఖ్యంగా ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి,కోట మండలం అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,చిట్టమూరు మండలం అధ్యక్షులు సన్న రెడ్డి శ్రీనివాసులు రెడ్డి,గూడూరు రూరల్ మండలం అధ్యక్షులు మల్లు విజయ కుమార్ రెడ్డి,వాకాడు మండలం అధ్యక్షులు ఏనుగు సుధాకర్ నాయుడు, డియూసిసి సభ్యులు గొట్టికటి రవీంద్ర రెడ్డి,గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు దువ్వూరు లోకేష్ రెడ్డి,గూడూరు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు యల్ల శ్రీనివాసులు రెడ్డి,ఓడూరు బాలకృష్ణ రెడ్డి,పేట రాజీవ్ రామ్ రెడ్డి, అట్లా శ్రీనివాసులు రెడ్డి,శశిధర్ రెడ్డి,మహిళా నాయకులు సుజనా రెడ్డి,రేష్మ, దీప్తి,సర్వేపల్లి శీనయ్య,అన్నం మురళి,కె ఎం పూర్ణ చంద్ర,అశోక్ రెడ్డి,సుభాన్,సతీష్,ప్రశాంత్ రెడ్డి,రఫీ,అల్తాఫ్, జలీల్,మనుబోలు రూపేష్ రెడ్డి, గూడూరు నియోజ కవర్గ మేధావి వర్గంఅధ్యక్షులు నందవరం సుబ్బారావు,గూడూరు నియోజకవర్గ ఆర్టిఐవిభాగఅధ్యక్షులుషేక్ కాలేషా, కోట జడ్పి టిసి దాసరి కోటయ్య, సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నా రెడ్డి. చెంచు రాఘవ రెడ్డి, పాదర్తి రాధా కృష్ణారెడ్డి,శశి రెడ్డి, గూడలి వేమారెడ్డి షనీల్ రెడ్డి, విజయ్ రెడ్డి, తన్నమా లా కోటా రెడ్డి,ననివేలమస్తాన్,గోనెపల్లి మస్తాన్, పుట్ట నారాయణ ,ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర, సోషల్ మీడియా కన్వీనర్ కో కన్వీనర్లుఆములూరు నాగార్జున శ్రీరాం సురేష్,స్వరూప్, కోటేశ్వర రావు,తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోడరన్ హైస్కూల్ లో కోలాహలంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభం






.రామచంద్రపురం, డిసెంబర్ 10( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో ఎస్.ఎం.టి.జి.ఎం.డి.మోడరన్ హైస్కూల్ లో బుధవారం కోలాహలంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావువెలిగించారు.అనంతరండిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లుతో కలిసి స్పోర్ట్స్ వీక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పిఈటి శివకుమార్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు.అనంతరం జి.వి.రావుమాట్లాడుతూ ప్రతి అకాడమిక్ ఇయర్ లో క్రమంతప్పకుండా స్పోర్ట్స్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా,వారి అభిరుచికి అనుగుణంగా వివిధ ఆటల్లో ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు.అనంతరం డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యుత్తమ మార్కుల సాధనతో పాటు వివిధ క్రీడల్లో విద్యార్థులు నైపుణ్యం చాటుకునేందుకు స్పోర్ట్స్ వీక్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... విద్యార్థులకు క్రీడల పట్ల మక్కువ పెంచేలా స్పోర్ట్స్ వీక్ లో విభిన్న గేమ్స్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వై. రాజు, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీ మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు





మంత్రాలయం, డిసెంబర్ 10, (శ్రీచక్ర) : తిరుపతి తిరుమల లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు బుధవారం దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న పీఠాధిపతులకు టీటీడీ కార్యనిర్వాహణాధికారి అనిల్ కుమార్ అదనపు కార్యనిర్వణాధికారి వెంకయ్య చౌదరి టీటీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ దీక్షితులు ఆలయ మర్యాదలతో పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిజీకి టీటీడీ అర్చకులు వెంకటేశ్వర స్వామి శేషవస్త్రం తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం టిటిడి అధికారులకు ప్రధాన అర్చకులకు పీఠాధిపతులు శేష వస్త్రము ఫల మంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు.

## అన్నదాతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వానికి రైతులు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారు,




ఎమ్మిగనూరు, డిసెంబర్, 10 (శ్రీ చక్ర):-భూమిలేని నిరుపేద కుటుంబీకుల రైతులకు, కౌలురైతులకు "అన్నదాత-సుఖీభవ" పథకాన్ని వెంటనే అమలు చేయాలనీ సిపిఐ - ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ నందు భారీగా ధర్నా నిర్వహిం చారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య పాల్గొన్నారు.ధర్నా కార్యక్రమంలో పి.రామచంద్రయ్య మాట్లాడుతూ అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి,మిర్చి పంటలకు టిడిపి ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా అన్నదాతలు పాలిట పూర్తిగా శాపంగా మారిందని రైతు కూలీ సంఘం నాయకులు తీవ్రంగా విమర్శిం చారు. త్వరలోనే జరగబోవు పంచాయితీ ఎన్నికలలో టిడిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని సిపిఐ,ఏఐకేఎస్ నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు దాటినా కూడా అన్నదాతలకు ఏ ఒక్క రూపాయి కూడా పంట నష్టపరిహారం అందించిన దాఖలాలు కూడా లేవని అన్నదాతలు మహిళలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పూర్తిగా అన్నదాతలకు శాపంగా మారిందని రైతు కూలీ సంఘం నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్నదాతలను పట్టించుకోకుండా అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి,మిర్చి పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా టిడిపి ప్రభుత్వమేమో రైతుల పాలిట పూర్తిగా శాపంగా మారి "అమ్మబోతే హరివి - కొనబోతే కొరివి" అన్న చందంగా వ్యవహరిస్తున్న టిడిపి ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని సిపిఐ, ఏఐకేఎస్, జిల్లా నాయకులు తీవ్రంగా విమర్శించారు.

## విజన్ బిల్డింగ్ మాడ్యూల్ -1పై శిక్షణ




కాజులూరు, డిసెంబర్ 10( శ్రీచక్ర) రాబోయే 5 సంవత్సరాలలో ఆదర్శ గ్రామాలుగా ఉండాలనే సంకల్పంతో విజన్ బిల్డింగ్ మాడ్యూలు -1 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కాజులూరులో మండల స్థాయి శిక్షణా కార్యక్రమం ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఐబీ డీపీఎం అశోక్ భరత్ మాట్లాడుతూ నిర్వహించారు. రానున్న రోజుల్లో ఆదర్శ గ్రామాలుగా ఉండాలంటే ఎలాంటి మౌలిక వసతులు, జీవనోపాది తదితర ఏర్పాట్లు చేసుకోవడానికి ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడతాదన్నారు.మండల స్థాయిలో 26 పంచాయితీల నుండి 45 గ్రామ సంఘాలకు చెందిన ప్రెసిడెంట్ లకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎల్ సి మురళి కాజులూరు మండల ఎపిఎం రాము సిసి లు హాజరయ్యారు

## ఆదోని జిల్లాగా ప్రకటించినవరకు అందరూ సహకరించాలి

### ర్యాలీ లో కూటమి నాయకులు వైసిపి నాయకులు స్వచ్ఛంద సంస్థలు

కౌతాళ ,ఆదోని జిల్లాగా ప్రకటించేంతవరకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లాగా ప్రకటిస్తే ఎన్నో గ్రామలు అభివృద్ధి చెందుతాయని కూటమి నాయకులు వైసిపి నాయకులు జగద్గురు ఖాదర్ లింగా స్వామి ధర్మకర్త మున్న భాష రైతు సంఘం నాయకులు ర్యాలీలో పేర్కొన్నారు. కౌతాళం మండల జాయింట్ యాక్షన్ కమిటీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని కమిటీ కన్వీనర్ మారుతి మోహన్, ఫెర్టిలైజర్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు శేశిరెడ్డి, సర్పంచ్ పాల్ దినకర్, రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి జగదీష్, గోల్డ్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణాచారిలు ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఈరన్న కట్ట దగ్గర నుంచి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నాయకులు ప్రతిభ హై స్కూల్, జె కె ఎల్ ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా సాధనకై ప్రతి ఒక్కరు పోరాడాల్సిన అవసరం ఉందని.ప్రతి ఒక్కరు జిల్లా కోసం పోరాడాలని జిల్లా అయితే ఎన్నో పరిశ్రమలు, సంస్థలు అభివృద్ధికి నాంది పలుకుతాయని జిల్లా అయితే మనకు 28 కిలోమీటర్ల లోపు అనుకూలంగా ఉంటుందని ఎన్నో పనులు సౌకర్యంగా సాగుతాయని తెలిపారు.

## వైసిపి గ్రామ కమిటీల ఏర్పాటు

బద్వేలు ,బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం. దమ్మనపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయుటకు. వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి . జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాషా.మండల ఉపాధ్యక్షులు .చేన్ను రాజశేఖ. వైసిపి నాయకులు . బయన్న రమణారెడ్డి. వెంకటేశ్వర్లు ఎంపీటీసీ. సీతారామిరెడ్డి.బి ఎల్లారెడ్డి. ముని రెడ్డి. లక్కినేని ఓబయ్య ప్రసా దు శ్రీనివాసులు. బతల గురుస్వామి.పి .కృష్ణారెడ్డి. పీరయ్య. శివయ్య. రంగనాయకులు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో సరిగా పనిచేయడం లేదని. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు నవరత్నాల కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలను బటన్ నొక్కి లబ్ధిదారుల.వారి అకౌంట్లోనే నేరుగా వేసేవారని. ఈనాడు వ్యాపార రంగం. రియల్ ఎస్టేట్. మరియు బేల్దారులు. కార్పెంటర్ లు . ` రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గట్టిగా కోరుతున్నారని ఆయన అన్నారు.

# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి



తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

# జ్వరం వచ్చినప్పుడు మటన్ తింటున్నారా..?



జ్వరం వచ్చినప్పుడు ఏం తినాలి, ఏం తినకూడదు అన్నది చాలామందికి సందేహం. మటన్ లాంటి మాంసాహారం తినడం వల్ల లాభాలు, నష్టాలు ఏంటో చాలామందికి తెలియదు. సాధారణంగా జ్వరం వచ్చినప్పుడు తేలికగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవడం మంచిది. మటన్ లాంటి మాంసాహారం జీర్ణం కావడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అంతేకాకుండా, జ్వరం వల్ల శరీరం బలహీనంగా ఉన్నప్పుడు మాంసం జీర్ణం కావడం కష్టమవుతుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు.కానీ, ఈ విషయంలో ఒక నిర్దిష్ట నియమం లేదు. కొంతమంది వైద్య నిపుణులు జ్వరం తీవ్రత, వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు బట్టి మాంసాహారం తీసుకోవడం గురించి వేర్వేరు సలహాలు ఇస్తారు. ప్రయోజనాలు: మటన్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. జ్వరం వల్ల శరీరం బలహీనపడినప్పుడు, ఈ ప్రోటీన్లు శరీరాన్ని తిరిగి బలోపేతం చేయడానికి సహాయపడతాయి.మటన్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. జ్వరం వల్ల రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో ఐరన్ శరీరానికి చాలా అవసరం.మటన్‌లో విటమిన్ బి12, జింక్ వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. "చికెన్: కోడి మాంసాన్ని షాపు నుంచి తెచ్చాక కడగకూడదా? వాష్ చేస్తే ప్రమాదమా? మరి ఎలా వండాలి?" నష్టాలు: జ్వరం వచ్చినప్పుడు జీర్ణ వ్యవస్థ బలహీనంగా ఉ ంటుంది. మటన్ లాంటి భారీ ఆహారాన్ని జీర్ణించుకోవడం కష్టం కావచ్చు. ఇది జీర్ణ సమస్యలకు దారి తీయవచ్చు.కొంతమందికి మటన్ తినడం వల్ల జ్వరం మరింత పెరగవచ్చు. ఎందుకంటే మటన్ శరీర ఉష్ణోగ్రతను పెంచే గుణం కలిగి ఉంటుంది.మటన్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. జ్వరం వచ్చినప్పుడు కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది కాదు. ముగింపు: జ్వరం వచ్చినప్పుడు మటన్ తినాలా వద్దా అనే నిర్ణయం వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు, జ్వరం తీవ్రత, వైద్యుని సలహా ఆధారంగా తీసుకోవాలి. సాధారణంగా తేలికపాటి ఆహారాలను తీసుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు వైద్యుని సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

# వైన్ తాగితే అందం పెరుగుతుందా? దీనిలో నిజమెంత?

వైన్ అనేది పులియబెట్టిన ద్రాక్ష నుండి తయారు చేయబడిన మద్య పానీయం. దీని తయారీ ప్రక్రియ చాలా సున్నితమైనది . వైన్ తాగితే అందం పెరుగుతుందనేది ఒక సాధారణ నమ్మకం. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వైన్‌లోని కొన్ని పదార్థాలు చర్మానికి మేలు చేయవచ్చు అనేది నిజమే. ఉదాహరణకు, రెడ్ వైన్‌లో ఉండే రెస్వెరాట్రాల్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మాన్ని వృద్ధాప్యం నుండి కాపాడుతుంది. రెడ్ వైన్, ఆరోగ్యానికి, అందానికి కొన్ని ప్రయోజనాలను అందిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. వైన్ తాగడం వల్ల అందం పెరుగుతుందని చెప్పడం కంటే, వైన్‌లోని కొన్ని పదార్థాలు చర్మానికి మేలు చేస్తాయి అని చెప్పడం సరైనది. "మందబాబులకు గట్టి షాకిచ్చిన తెలంగాణ ప్రభుత్వం" 1. చర్మం ఆరోగ్యం వైన్‌లో యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, దాని మెరుపును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది కోలాజన్ ఉత్పత్తిని పెంచడంతో చర్మం గట్టి మరియు సజీవంగా కనిపిస్తుంది. రెగ్యులర్‌గా తక్కువ మోతాదులో వైన్ తీసుకోవడం వల్ల వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. 2. రక్త ప్రసరణలో మెరుగుదల వైన్ తాగడం వల్ల రక్త ప్రసరణ సజావుగా ఉండి, చర్మానికి సరిపడిన ఆక్సిజన్ అందేలా చేస్తుంది. ఇది సహజంగా చర్మం మెరిసేలా చేస్తుంది. రెడ్ వైన్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌లను నిరోధించడంలో సహాయపడతాయి. 3. గుండె



ఆరోగ్యం రెడ్ వైన్‌లోని పాలీఫెనాల్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాలను విస్తరింపజేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. దీన్ని తక్కువ మోతాదులో తాగడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడితే, చర్మానికి కూడా మేలు జరుగుతుంది. ఇది హార్మోన్ల సమతుల్యతను కూడా ప్రభావితం చేయవచ్చు.

# ప్రాజెన్ ఫుడ్స్ అధికంగా తింటున్నారా? క్యాన్సర్, గుండె పోటు సమస్యలను కొని తెచ్చుకున్నట్లే?

ప్రొజెన్ ఫుడ్స్ (ఈతీనీళివని ఈనీనీటబ) అనేవి నేటి శ్రామిక జీవితంలో సౌలభ్యంగా తినదగిన ఆహారంగా మారాయి. ఇవి తక్కువ సమయం తీసుకొని సులభంగా తయారవుతాయి. కాబట్టి అందరి జీవితాలలో సాధారణంగా మారాయి. అయితే, ప్రొజెన్ ఫుడ్స్ ఎక్కువగా తినడం అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్రాసెస్ చేయబడిన విధానం, రసాయనాలు, సింథటిక్ పదార్థాల వల్ల వీటి ప్రభావం శరీరానికి దీర్ఘకాలికంగా హానికరంగా ఉంటుంది. 1. అధిక సోడియం ప్రొజెన్ ఫుడ్స్‌ను నిల్వ చేసేందుకు అధిక ఉప్పు (సోడియం)ను ఉపయోగిస్తారు. ఈ అధిక సోడియం కారణంగా రక్తపోటు (బీపీ) పెరగడం, గుండె సంబంధిత సమస్యలు రావడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీర్ఘకాలికంగా వీటిని తరచూ తినడం గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. " వాము ఇచ్చే అద్భుత ప్రయోజనాలు తెలిస్తే వామ్మో అనాల్సిందే!" 2. జీర్ణ సంబంధిత సమస్యలు ప్రొజెన్ ఫుడ్స్‌లో రసాయన పదార్థాలు, ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ మీద ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. ఫైబర్ లేకపోవడం వల్ల అజీర్ణం, జీర్ణాశయ సమస్యలు కలుగుతాయి. 3. కొలెస్ట్రాల్ పెరుగుదల ప్రొజెన్ ఫుడ్స్‌లో అధిక కొవ్వు , ప్రాసెస్ చేసిన నూనెలు ఉపయోగిస్తారు. ఇవి మంచికొలెస్ట్రాల్ (ఊఆఒ) తగ్గించి, చెడు కొలెస్ట్రాల్‌స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. 4. బరువు పెరగడం ప్రొజెన్ ఫుడ్స్‌లో అధిక క్యాలరీలు, చక్కెర, ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. ఇవి క్రమంగా బరువు పెరగడానికి దారితీస్తాయి. ఫాస్ట్ ఫుడ్స్ తరహాలో ఉన్న ఈ ఆహారం తరచూ తింటే ఒబేసిటీ రిస్క్ ఎక్కువగా ఉంటుంది. "సీతాఫలాలు వీళ్ళు అసలే తినొద్దు.. డేంజర్!" 5. డయాబెటిస్ ప్రమాదం ప్రొజెన్ ఫుడ్స్‌లో అధికంగా చక్కెరను ఉపయోగిస్తారు. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిని పెంచడం ద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. ప్రొజెన్ ఫుడ్స్ తయారీ ప్రక్రియలో పోషకాలు దెబ్బతింటాయి. విటమిన్లు, ఖనిజాలు వంటి పౌష్టిక పదార్థాలు తగ్గిపోతాయి. దీని వల్ల శరీరం అవసరమైన పౌష్టికతను పొందలేకపోవడం అనారోగ్యానికి దారితీస్తుంది. 7. క్యాన్సర్ ముప్పు ప్రొజెన్ ఫుడ్స్‌లో ఉపయోగించే కొన్ని ప్రిజర్వేటివ్స్ (జీవపు కలపులు, సోడియం నైట్రేట్ వంటి రసాయనాలు) దీర్ఘకాలంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసం కలిగిన ఫుడ్స్ విషయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. 8. హార్మోన్ల అసమతుల్యత ప్రొజెన్ ఫుడ్స్‌లో ఉపయోగించే కొన్నిరకాల రసాయనాలు, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్స్ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. ఇది ముఖ్యంగా పెరుగుతున్న పిల్లల శరీరాభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. "అర్ధరాత్రి వరకు మేల్కొంటున్నారా? నిద్ర తగ్గితే ఎంత డేంజరో తెలుసా?" ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు గృహంలో తయారుచేసిన తాజా ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారం ఎంపిక చేసుకోవాలి. ప్రొజెన్ ఫుడ్స్ కొనుగోలు చేసేముందు వాటి పోషక సమాచారం చదవడం అలవాటు చేసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తేలికపాటి ధాన్యాలు వంటి ఆరోగ్యకర ఆహారాన్ని మీ ఆహారంలో చేర్చుకోవాలి. ప్రొజెన్ ఫుడ్స్ అందుబాటులో సులభమైనవి అయినప్పటికీ, ఎక్కువగా తినడం ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపిస్తుంది. దీన్ని పరిమితంగా తీసుకోవడం, పౌష్టికమైన ఆహారం కోసం కృషి చేయడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.




# ఉదయాన్నే గోండు కటీరా నీటిని తాగితే మీలో ఆ శక్తికి తిరుగుండదు!!

గోండు కటిరా ఒక సహజమైన పదార్థం, ఇది చెట్ల నుండి వచ్చే ఔషధ రసాయనంగా ప్రసిద్ధి చెందింది. ఇది ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరానికి ఉపశమనం కలిగించడంలో, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. గోండు కటిరా నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. శరీరాన్ని చల్లబరచడం, డిటాక్స్ చేయడం, జీర్ణశక్తి పెంచడం వంటి ప్రయోజనాలతో ఇది ఒక సహజమైన ఆరోగ్యవర్ధక పానీయంగా నిలుస్తుంది. 1. శరీర ఉష్ణోగ్రతను నియంత్రణ గోండు కటిరా శరీరాన్ని చల్లబరచే గుణాలను కలిగి ఉంటుంది. వేసవికాలంలో దీన్ని తాగడం ద్వారా ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, గాలి వేడి నుంచి రక్షణ పొందవచ్చు. ఇది శరీరంలోని వేడి తగ్గించడానికి సహాయపడుతుంది.గోండు కటిరాలో శక్తినిచ్చే సమ్మేళనాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని రీహైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వ్యాయామం తర్వాత లేదా వేడి వాతావరణంలో శక్తిని తిరిగి పొందడానికి ఇది సహకరిస్తుంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" 2. జీర్ణశక్తి మెరుగుదల గోండు కటిరా నీటిని తాగడం జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇది అజీర్ణం, గ్యాస్, మరియు చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ప్రొబయోటిక్ లక్షణాలతో కూడి ఉండడం వల్ల జీర్ణం సాఫీగా జరిగేలా చేస్తుంది. గోండు కటిరాలో ఉన్న ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కడుపు సమస్యలతో బాధపడుతున్న వారు దీన్ని సహజమైన చిట్కాగా ఉపయోగించవచ్చు. 3. మధుమేహ నియంత్రణ గోండు కటిరాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు పరిమిత మోతాదులో దీనిని తీసుకోవడం వల్ల ప్రయోజనాలు పొందగలరు. గోండు కటిరా సహజ ఔషధ గుణాల వల్ల ఒత్తిడిని తగ్గించి, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది ప్రశాంతమైన నిద్రకు సహాయపడుతుంది. 4 . ఎముకల ఆరోగ్యం గోండు కటిరాలో కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇది ఎముకల దృఢత్వాన్ని మెరుగుపరచడంలో, ఎముక సంబంధిత వ్యాధులను నివారించడంలో ఉపయోగపడుతుంది. "బిర్యానీ అధికంగా తింటున్నారా? అయితే కొలెస్ట్రాల్ కొండలా పెరిగిపోవడం ఖాయం..!!" 5 . చర్మ ఆరోగ్యం గోండు కటిరా నీటిని తాగడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది.. ఇది చర్మం మృదువుగా ,సురక్షితంగా ఉండేందుకు దోహదపడుతుంది. గోండు కటిరా నీటిని తాగడం ద్వారా శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించడం సులభం. ఇది సహజమైన డిటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. 6. బరువు తగ్గడం గోండు కటిరాలో కొవ్వు కంటెంట్ తక్కువగా ఉంటుంది, ఇది బరువు తగ్గడం కోసం ప్రయత్నించే వారికి అనువైనది. ఇది ఆకలి నియంత్రణలో కూడా సహాయపడుతుంది. ఎలా ఉపయోగించాలి? ఒక గ్లాసు నీటిలో కొన్ని గోండు కటిరా ముక్కలను రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే మిక్స్ చేసి దానిలో నిమ్మరసం, తేనె కలిపి తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

# స్పోర్ట్స్ న్యూస్

# బ్యాట్‌తో ప్లేయర్ల దాడి.. అండర్-19 కోచ్ తలకు 20 కుట్లు, విరిగిన భుజం



పుదుచ్చెరి: పుదుచ్చెరిలో అండర్-19 క్రికెట్ కోచ్‌ఎస్ వెంకటరమణపై ప్లేయర్లు దాడి చేశారు. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ పాండిచ్చెరికి హెడ్ కోచ్‌గా చేస్తున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం తమను జట్టుకు ఎంపిక చేయలేదని ముగ్గురు క్రికెటర్లు కోచ్‌పై దాడి చేశారు. కోచ్ తలకు, భుజానికి గాయాలయ్యాయి. తలకు 20 కుట్లు వేశారు. సీదార్‌పేట్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రస్తుతం కోచ్ వెంకటరమణ ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. దాడి చేసిన క్రికెటర్లు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకుంటామని పోలీసులు చెప్పారు.ఈ కేసుకు చెందిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ రాజేశ్ తెలిపారు. భారతీదశన్ పాండిచ్చెరి క్రికెటర్స్ ఫోరమ్ కార్యదర్శి జీ చంద్రన్ ప్లేయర్లను రెచ్చగొట్టినట్లు కోచ్ తన ఫిర్యాదులో తెలిపాడు. డిసెంబర్ 8వ తేదీన సీఏపీ కాంప్లెక్స్‌లో ఇండోర్ నెట్స్ వద్ద ఉన్న సమయంలో సీనియర్ క్రికెటర్లు కార్తికేయన్, అరవిందరాజ్, సంతోష్ కుమారన్ తన వద్దకు వచ్చారని, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకి ఎంపిక చేయకపోవడానికి తానే కారణమని చెబుతూ అటాక్ చేశారన్నారు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో 2వ స్థానానికి విరాట్.. ఆధిపత్యం కొనసాగించిన రోహిత్..!

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆధిపత్యం కొనసాగించారు. ఐసీసీ బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ రెండో స్థానానికి చేరుకున్నారు. ఇప్పటికే నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతున్న రోహిత్ శర్మ.. తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో విరాట్ కోహ్లీ అద్భుతంగా బ్యాటింగ్ చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. దాంతో రన్ మిషన్ ర్యాంకు గణనీయంగా మెరుగుపడింది.ప్రస్తుతం నెంబర్ వన్ ప్లేస్‌ను చేరుకునేందుకు విరాట్ కోహ్లీ.. అగ్రస్థానానికి చేరుకునేందుకు కేవలం ఎనిమిది రేటింగ్ పాయింట్ల దూరంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచుల్లో 302 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నది. సిరీస్‌లోని చివరి వన్డేలో కోహ్లీ అజేయంగా 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని రెండో ప్లేస్‌కు చేరుకున్నాడు.మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డేల్లో స్థిరంగా రాణిస్తూ తన నెంబర్ వన్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో 146 పరుగులు చేశాడు. కోహ్లీ, రోహిత్ ఇద్దరు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-2 ప్లేసుల్లో నిలిచారు. టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో ఉన్నాడు. మరో బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఒక ర్యాంకు దిగజారి 10వ స్థానానికి చేరుకున్నాడు. కేఎల్ రాహుల్ రెండు స్థానాలను మెరుగుపరుచుకొని 12వ ప్లేస్‌కు చేరాడు. ఇక బౌలింగ్ ర్యాంకుల్లో కుల్దీప్ యాదవ్ మూడు ర్యాంకులు మెరుగుపరుచుకొని మూడోస్థానంలో నిలిచాడు.టెస్ట్ ర్యాంకుల్లో టీమిండియా బ్యాట్స్‌మెన్ యశస్వీ జైస్వాల్ మాత్రమే ఎనిమిది స్థానంలో నిలువగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 11వ స్థానం, రిషబ్ పంత్ 13వ స్థానాలకు చేరుకున్నారు. టెస్ట్ బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ ప్లేస్‌ని నిలబెట్టుకున్నాడు. ఆ తర్వాత మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ ఒక్కో స్థానాన్ని మెరుగుపరుచుకొని వరుసగా 12వ, 13వ, 14వ స్థానాల్లో నిలిచారు.అదే సమయంలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు క్వింటన్ డి కాక్, ఐడెన్ మార్క్‌రమ్, టెంబా బావుమా సైతం తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. అదే సమయంలో యాషెస్‌లో రెండు మ్యాచ్‌ల్లో 18 వికెట్లు తీసిన ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడోస్థానానికి ఎగబాకాడు. పేలవమైన బ్యాటింగ్ కారణంగా హ్యారీ బ్రూక్ నాల్గో ప్లేస్‌కు పడిపోయాడు. కేన్ విలియమ్సన్, స్టీవ్ స్మిత్ ఒక్కొక్క స్థానం మెరుగుపరుచుకున్నారు.




# ఆ సిక్సర్ల రారాజే.. మా ఓటమిని శాసించాడు: సౌతాఫ్రికా కోచ్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై సౌతాఫ్రికా బ్యాటింగ్ కోచ్ ఆష్వెల్ ప్రిన్స్ ప్రశంసల జల్లు కురిపించాడు. హార్దిక్ పాండ్యా సిక్సర్ల రారాజు అని, ఏ బంతిని ఆడాలనే విషయంలో మంచి అనుభవం ఉందని కొనియాడాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 101 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది.176 పరుగుల లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 74 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. బౌలింగ్‌లోనూ ఒక వికెట్ తీసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. టాపార్డర్, మిడిలార్డర్ విఫలమైన వేళ అద్భుత బ్యాటింగ్‌తో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఈ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నాడు.ఈ మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న సౌతాఫ్రికా బ్యాటింగ్ కోచ్ ఆష్వెల్ ప్రిన్స్.. హార్దిక్ పాండ్యా అద్భుత ప్రదర్శనతోనే తమ జట్టు ఓటమిపాలైందన్నాడు. 'హార్దిక్ పాండ్యా సిక్సర్ల రారాజు. అతను సిక్సర్లు కొట్టడమే కాదు. ఏ బంతిని కొట్టాలో.. ఏ బంతిని వదిలేయాలో కచ్చితంగా అంచనా వేయగల సామర్థ్యం, పరిణితి అతనికి ఉంది. ఇది సుదీర్ఘ అనుభవంతో మాత్రమే వస్తుంది. బంతి అతని యార్క్‌లో పడితే ఎలాంటి సంకోచం లేకుండా బౌండరీకి తరలిస్తాడు. చాలా క్లారిటీతో బ్యాటింగ్ చేస్తాడు. అతని ఇన్నింగ్స్ అద్భుతంగా ఉంది. ముఖ్యంగా అతను షాట్ ఆడే విధానం అద్భుతంగా ఉంటుంది.'అని ఆష్వెల్ ప్రిన్స్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 175 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(3/31) మూడు వికెట్లు తీయగా.. లుతో సిపమ్లా(2/38) రెండు వికెట్లు పడగొట్టాడు. డోనోవన్ ఫెర్రెరియా ఒక వికెట్ పడగొట్టాడు.అనంతరం సౌతాఫ్రికా 12.3 ఓవర్లలో 74 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. డెవాల్డ్ బ్రెవిస్(14 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మిగతా బ్యాటర్లు తీవ్రంగా నిరాశపర్చారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(2/14), జస్‌ప్రీత్ బుమ్రా(2/17), వరుణ్ చక్రవర్తి(2/19), అక్షర్ పటేల్(2/7) రెండేసి వికెట్లు పడగొట్టగా.. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే చెరో వికెట్ తీసారు.



# ఆ ఒక్క తప్పిదంతోనే ఓడిపోయాం : సౌతాఫ్రికా కెప్టెన్

బ్యాటింగ్ వైఫల్యం తమ ఓటమిని శాసించిందని సౌతాఫ్రికా టీ20 కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ అన్నాడు. బౌలింగ్, ఫీల్డింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేసినా.. బ్యాటింగ్‌లో స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయామని అంగీకరించాడు. సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 101 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. 176 పరుగుల లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 74 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన మార్క్‌రమ్.. బ్యాటింగ్ వైఫల్యం తమ పతనాన్ని శాసించిందని చెప్పాడు. 'మేం బౌలింగ్, ఫీల్డింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేశాం. ఈ మ్యాచ్‌ను మేం ప్రారంభించిన విధానం కూడా బాగుంది. మెరుగ్గా ఆరంభించడంపై మేం ఫోకస్ పెట్టాం. ఆ లక్ష్యాన్ని కూడా అందుకున్నాం. కాబట్టి ఈ మ్యాచ్‌లో ఓడినా మా ప్రదర్శన పట్ల గర్వపడవచ్చు. దురదృష్టవశాత్తు బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేయలేకపోయాం.అయితే ఈ ఫార్మాట్ ఇలా జరగడం సర్వ సాధారణం. అయితే తొలి మ్యాచ్‌లోనే ఇలా జరగడం బాధాకరం. వీలైనంత త్వరగా ఈ మ్యాచ్‌ను మరిచిపోయి తదుపరి మ్యాచ్‌కు సిద్దం కావాలి. రెండు రోజుల్లోనే మాకు మరో మ్యాచ్ ఉంది. ఈ పిచ్ చాలా స్టిక్కీగా ఉంది. బంతి ఆగుతూ వచ్చింది. టెన్నిస్ బాల్ బౌన్స్ కూడా ఉంది. 175 పరుగుల లక్ష్యాన్ని మేం ఛేదించాల్సింది. ఈ లక్ష్యాన్ని ఛేదిస్తామని మేం అనుకున్నాం. ఇంకాస్త మెరుగ్గా బౌలింగ్ చేసి మరో 10-15 పరుగులు తక్కువగా ఇవ్వాల్సిందని చెప్పవచ్చు. కానీ 175 పరుగుల లక్ష్యం ఏం పెద్దది కాదు. మేం బ్యాట్‌తో కాస్త మెరుగ్గా ఆడాల్సింది. దురదృష్టవశాత్తు బ్యాటింగ్‌లో రాణించలేకపోయాం.ఈ రోజుల్లో టీ20 క్రికెట్‌లో పరిస్థితులను అందిపుచ్చుకునే సమయం దొరకడం లేదు. భాగస్వామ్యాలు నెలకొల్పలేకపోవడం, వికెట్లు కోల్పోవడం, స్థిరంగా ఆడలేకపోవడం, మా వైపు మూమెంటమ్ తీసుకురాకపోవడం ఓటమిని శాసించాయి. మా తప్పిదాల గురించి మేం మాట్లాడుకుంటాం. అయితే వీటికి మరి లోతుగా మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు. వీలైనంత త్వరగా ఈ మ్యాచ్ మరిచి.. ఈ ఫార్మాట్‌లో ఉన్న సానుకూల అంశాలపై ఫోకస్ పెట్టాలి.'అని మార్క్‌రమ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 175 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(3/31) మూడు వికెట్లు తీయగా.. లుతో సిపమ్లా(2/38) రెండు వికెట్లు పడగొట్టాడు. డోనోవన్ ఫెర్రెరియా ఒక వికెట్ పడగొట్టాడు.అనంతరం సౌతాఫ్రికా 12.3 ఓవర్లలో 74 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. డెవాల్డ్ బ్రెవిస్(14 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మిగతా బ్యాటర్లు తీవ్రంగా నిరాశపర్చారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(2/14), జస్‌ప్రీత్ బుమ్రా(2/17), వరుణ్ చక్రవర్తి(2/19), అక్షర్ పటేల్(2/7) రెండేసి వికెట్లు పడగొట్టగా.. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే చెరో వికెట్ తీసారు.



# సన్నీ లియోన్ ఫోటో షేర్ చేసిన అశ్విన్.. ఎందుకంటే?

టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ సోషల్ మీడియా వేదికగా చురుకుగా ఉంటాడు. క్రికెట్‌తో పాటు దేశవ్యాప్తంగా జరిగే సంఘటనలపై తనదైన శైలిలో అశ్విన్ స్పందిస్తుంటాడు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ ఫొటోను తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. సన్నీ లియోన్‌తో పాటు చెన్నై వీధి చిత్రంతో కలిపి పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్ నెట్టింట తీవ్ర చర్చనీయాంశమైంది.తమిళనాడు యువ క్రికెటర్ సన్నీ సంధుకు తనదైన శైలిలో అభినందనలు చెప్పేందుకు అశ్విన్ ఇలా చేశాడని తెలుస్తోంది. ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సౌరాష్ట్రపై తమిళనాడు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో సన్నీ సంధు 9 బంతుల్లో 30 పరుగులు చేసి సాయి సుదర్శన్‌తో కలిసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.అతని పేరు అర్థం వచ్చేలా సన్నీ లియోన్‌తో పాటు సంధు(గల్లీ) ఫొటోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. ఐపీఎల్ 2026 మినీ వేలానికి సన్నీ సంధు ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నాడు. అశ్విన్ తాజా పోస్ట్‌తో ఈ తమిళ ఆల్‌రౌండర్ పేరు సర్వత్రా చర్చనీయాంశమైంది. అశ్విన్ తాజా పోస్ట్‌తో సన్నీ సంధుకు డిమాండ్ పెరుగుతుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.డిసెంబర్ 8న జరిగిన మ్యాచ్‌లో సౌరాష్ట్రపై తమిళనాడు 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 183 పరుగులు చేసింది. అనంతరం తమిళనాడు 18.4 ఓవర్లలో 7 వికెట్లకు 185 పరుగులు చేసి గెలుపొందింది. సాయి సుదర్శన్(55 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 101 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. సన్నీ సంధు(9 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30) దూకుడుగా ఆడాడు. డిసెంబర్ 16న అబిదాబి వేదికగా ఐపీఎల్ 2026 మినీ వేలం జరగనుంది. రూ.30 లక్షల కనీస ధరతో అన్‌క్యాప్‌డ్ లిస్ట్‌లో సన్నీ సంధు ఉన్నాడు.




# ఐపీఎల్‌కు బిగ్ షాక్!.. పీఎస్ఎల్‌కే ఓటు!!

ఐపీఎల్ 19 సీజన్‌కు ముందు బిగ్ షాక్ తగిలింది. కొందరు దిగ్గజ ఆటగాళ్లు ఈ సీజన్‌లో కనిపించరు. వీరంతా ఇంతకు ముందు సుదీర్ఘ కాలం పాటు ఐపీఎల్ లో తమ సత్తా చాటిన ఆటగాళ్లు కావడం గమనార్హం. ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు ఐదుగురు కీలక ఆటగాళ్లు.. వారిలో కొందరు కెప్టెన్లు మ్యాచ్ విన్నర్లు లీగ్ నుంచి తప్పుకోవడం, రాబోయే సీజన్ సమీకరణాలను పూర్తిగా మార్చబోతోంది. డిసెంబర్ 16న అబుదాబిలోని ఎతిహాద్ ఎరీనాలో జరగబోయే మినీ వేలానికి ముందే పలువురు దిగ్గజ ఆటగాళ్లు ఐపీఎల్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. వీరు 2025 సీజన్ వరకు తమ సత్తా చూపించినప్పటికీ.. ఇప్పుడు 2026 సీజన్‌లో ఆడేందుకు ఆసక్తి చూపడం లేదు. అగ్రశ్రేణి ఆటగాళ్లు లీగ్‌కు దూరం కావాలని నిర్ణయించుకోవడం క్రికెట్ అభిమానులను, ఫ్రాంచైజీలను ఆశ్చర్యానికి గురి చేసింది.ఈ లీగ్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్న కొందరు ప్రముఖ క్రికెటర్ల గురించి ఇక్కడ తెలుసుకుందాం.ఇంగ్లండ్‌కు చెందిన మాజీ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ ఇటీవల పాకిస్థాన్ సూపర్ లీగ్ (ఖూఒ)లో ఆడాలని నిర్ణయించుకున్నారు. ఈ కారణంగా ఆయన ఐపీఎల్ 2026లో కన్పించే అవకాశం లేదు. ఆయన ఈ నిర్ణయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించగా.. ఇది క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడిన మొయిన్ ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. మొయిన్ అలీ ఐపీఎల్‌లో మొత్తం 73 మ్యాచ్‌లు ఆడి, 1167 పరుగులు చేసి, 41 వికెట్లు పడగొట్టారు. ఆయన స్ట్రైక్ రేట్ 139.76గా, ఎకానమీ రేట్ 7.22గా ఉంది.మొయిన్ అలీ మాదిరిగానే దక్షిణాఫ్రికా దిగ్గజం ఫాఫ్ డుప్లెసిస్ కూడా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ఐపీఎల్ కంటే పీఎస్ఎల్‌కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఐపీఎల్ నుంచి తప్పుకోవడం తనకెంతో కష్టమైన నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. డుప్లెసిస్ తన 13 ఐపీఎల్ సీజన్లలో 7 చెన్నై సూపర్ కింగ్స్ (ఊూఖ) తరఫున ఆడారు. 2022 నుంచి 2024 వరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః) కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన, 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ జెర్సీని ధరించారు. ఫాఫ్ డుప్లెసిస్ ఐపీఎల్‌లో 4773 పరుగులు చేశారు, ఆయన స్ట్రైక్ రేట్ 135.78గా ఉంది.ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఒక ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకుంటూ ఐపీఎల్ 2026 వేలానికి తన పేరును ఇవ్వలేదు. ఆయన ఈ నిర్ణయం వెనుక ప్రత్యేక కారణమేదీ వెల్లడించనప్పటికీ, భారతీయ అభిమానులకు వారి మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన విదేశీ ఆటగాళ్లలో మాక్స్‌వెల్ ఒకరు. గత రెండు సీజన్లలో (2024, 2025) ఆయన ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. 15 ఇన్నింగ్స్‌లలో కేవలం 100 పరుగులు మాత్రమే చేశారు, స్ట్రైక్ రేట్ 109.44 మాత్రమే ఉంది.





# అఖండ 2: ఆ సెంటిమెంట్ బ్రేక్ అవుతుందా?



: గత కొన్ని రోజులుగా నందమూరి అభిమానులను, ఇండస్ట్రీ వర్గాలను టెన్షన్ పెట్టిన 'అఖండ 2' ఎపిసోడ్ ఎట్టకేలకు సుఖాంతం అయ్యింది. ఆర్థిక లావాదేవీల వివాదం, కోర్టు కేసులన్నీ ఒక కొలిక్కి వచ్చాయి. ఏ తేదీన అయితే సినిమా రావాలని అనుకున్నారో, అదే డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి లైన్ క్లియర్ అయ్యింది. మేకర్స్ అన్ని సమస్యలను పరిష్కరించుకుని థియేటర్లలోకి దిగుతున్నారు. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో కొన్ని నమ్మకాలు బలంగా ఉంటాయి. విడుదల సమయంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా, రిలీజ్ ఆగిపోయి లేట్ గా వచ్చినా అది సినిమా ఫలితంపై ప్రభావం చూపుతుందని ఒక అపోహ ఉంది. రిలీజ్ గండాలు దాటి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడతాయని, అది ఒక బ్యాడ్ సెంటిమెంట్ అని చాలామంది భావిస్తుంటారు. గతంలో ఇలా జరిగి కొన్ని సినిమాలు దెబ్బతిన్న సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ప్రతిసారీ ఇదే జరుగుతుందని రూల్ ఏమీ లేదు. కంటెంట్ లో దమ్ముంటే రిలీజ్ టైమ్ లో వచ్చే సమస్యలు సినిమాను ఏం చేయలేవు. ఇందుకు బెస్ట్ ఉదాహరణ మాస్ మహారాజా రవితేజ నటించిన 'క్రాక్'. ఆ సినిమాకు కూడా ఫైనాన్షియల్ సమస్యల వల్ల మార్నింగ్ షోలు పడలేదు. ఒక రోజు ఆలస్యంగా ఆటలు మొదలయ్యాయి. అయినా సరే కంటెంట్ బాగుండటంతో ఆ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు అఖండ 2 కూడా ఆ సెంటిమెంట్ ను బ్రేక్ చేయాల్సిన అవసరం ఉంది. అయితే బాలయ్య సినిమా ముందున్న లక్ష్యం చాలా పెద్దది. బయట వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ సినిమా బడ్జెట్ దాదాపు 200 కోట్లు. ఇంత భారీ మొత్తం వెనక్కి రావాలంటే సినిమాకు జస్ట్ హిట్ టాక్ వస్తే సరిపోదు. మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ రావాలి. ఏ మాత్రం డివైడ్ టాక్ వచ్చినా, లేదంటే యావరేజ్ అనిపించుకున్నా బయ్యర్లు సేఫ్ జోన్ లోకి రావడం కష్టమవుతుంది. పైగా ఇలాంటి వివాదాల తర్వాత సినిమా వస్తున్నప్పుడు ఆడియెన్స్ లో ఒకరకమైన అనుమానం ఉంటుంది. దాన్ని పటాపంచలు చేస్తూ బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్స్ స్టడీగా ఉండేలా చూసుకోవాలి. అఖండ మొదటి పార్ట్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ వల్ల ఓపెనింగ్స్ కు డోకా ఉండకపోవచ్చు. కానీ ఆ తర్వాత నిలబడాలన్నా, బ్రేక్ ఈవెన్ సాధించాలన్నా సినిమా రేంజ్ వేరే లెవెల్ లో ఉండాలి. ఏదేమైనా అడ్డంకులన్నీ తొలగిపోయాయి కాబట్టి, ఇక అసలు పరీక్ష కంటెంట్ దే. బోయపాటి మరోసారి ఆ మ్యాజిక్ రిపీట్ చేస్తే, ఈ ప్రీ రిలీజ్ గొడవలేవీ సినిమా విజయానికి అడ్డుకావు. మరి బాక్సాఫీస్ టార్గెట్ ను బాలయ్య ఎలా రీచ్ అవుతారో, ఆ బ్యాడ్ సెంటిమెంట్ ను ఎలా తిప్పికొడతారో చూడాలి.

# ఫంకీ పాప.. నెక్ట్స్ ఏం చేస్తుందో..?



: డ్రాగన్ సినిమాతో యూత్ ఆడియన్స్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది కయదు లోహర్. అమ్మడు తెలుగులో శ్రీ విష్ణుతో అల్లూరి సినిమా చేసింది. ఆ టైంలో అసలు మన ఆడియన్స్ ఆమెను గుర్తించలేదు కానీ ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ హిట్ అవ్వడంతో కయదుకి తెలుగులో సూపర్ పాపులారిటీ వచ్చింది. వెంటనే అమ్మడికి విశ్వక్ సేన్ ఫంకీ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అనుదీప్ కెవి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఫంకీ సినిమాలో కయదు లోహర్ గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. కయదు లోహర్ ఆడియన్స్ ని ఇంప్రెస్.. ఫంకీ టీజర్ తోనే ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయగా సినిమా తప్పకుండా అంచనాలను అందుకునేలా ఉంటుందని చెబుతున్నారు. ఐతే కయదు లోహర్ ఫంకీ తర్వాత నెక్ట్స్ టాలీవుడ్ మూవీ ఏదన్నది ఇంకా క్లారిటీ రాలేదు. అసలైతే రవితేజతో ఒక సినిమా చేస్తుందన్న టాక్ వచ్చింది. కానీ అందులో నిజం లేదని తేలింది. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తిలో కయదు నటిస్తుందని అన్నారు కానీ ఆ మూవీలో కయదు లోహర్ ప్లేస్ కాలేదు. ఫంకీ పాప ఆ సినిమా రిలీజ్ తర్వాత నెక్ట్స్ ఆఫర్ ఎంచుకోవాలని చూస్తుందో ఏమో కానీ విశ్వక్ సినిమా ఒక్కటి మాత్రమే తెలుగులో చేస్తుంది కయదు లోహర్. ఐతే ఆడియన్స్ లో ఆమెకున్న హాట్ ఇమేజ్ కి తెలుగులో ఎలా లేదన్నా ఒక ఐదారు సినిమాలు వెంట వెంటనే పడేలా ఉన్నాయి. ఐతే ఫంకీ హిట్ పడితే ఆ ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు. ఫంకీలో కూడా కయదు తన గ్లామర్ షోతో ఆడియన్స్ ని బుట్టలో వేసే ప్రయత్నాలు చేస్తుందని తెలుస్తుంది. ఫంకీతో డబల్ క్రేజ్ తెచ్చుకోవాలని.. విశ్వక్ సేన్ కూడా ఫంకీతో ఒక మంచి సక్సెస్ అందుకోవాలని చూస్తున్నాడు. అనుదీప్ డైరెక్షన్ లో సినిమా కాబట్టి మినిమం గ్యారెంటీ ఉన్నట్టే. కయదు కూడా అల్లూరి తర్వాత తెలుగులో చేస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీతో డబల్ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. అదే జరిగితే మాత్రం ఫంకీతో కయదు తెలుగులో మళ్లీ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. కయదు ఓ పక్క తమిళ్ లో కూడా దూసుకెళ్తుంది. అమ్మడు తమిళ్ తో పాటు తెలుగులో తనకున్న క్రేజ్ ని క్యాష్ చేసుకునే ప్రయత్నాలు చేస్తుంది. ఫంకీ హిట్ పడితే మాత్రం తెలుగులో కయదు బిజీ అయ్యే ఛాన్స్ కచ్చితంగా ఉంది. ఎలాగు టాలీవుడ్ లో హీరోయిన్స్ విషయంలో ఎప్పుడు లోటు ఉంటుంది. స్టార్ హీరోయిన్స్ పాన్ ఇండియా సినిమాలతో బిజీ అవుతుండగా యువ హీరోలకు సరైన జోడీ కుదరట్లేదు. ఐతే ఇప్పుడు కయదు అలాంటి వారికి ఫస్ట్ ఆప్షన్ అయ్యేలా ఉంది. ఫంకీ సక్సెస్ తో తెలుగులో రెండో ఇన్నింగ్స్ అదరగొట్టేయాలని చూస్తుంది అమ్మడు.

# లీడర్ బోర్డ్ లో తనూజను వెనక్కి నెట్టిన డీమాన్ పవన్..!




బిగ్ బాస్ సీజన్ 9లో ఫైనల్ వీక్ కి వారం ముందు కంటెస్టెంట్స్ లెక్కలు మారుతున్నాయి. హౌస్ లో ఎవరికి వారు తమ ప్లాన్స్ వేసుకుంటూ తామే ముందుకు వెళ్లాలన్న ప్లానింగ్ తో వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకు టాప్ లో ఉన్న ఒకరిద్దరు కంటెస్టెంట్స్ కాస్త వెనకపడిన పరిస్థితి వచ్చింది. బిగ్ బాస్ సీజన్ 9లో తనూజ ఇప్పటివరకు టాప్ 3 లో ఉంటూ వచ్చింది. ఒకానొక దశలో ఆమే ఈ సీజన్ విన్నర్ అనే ఊపు వచ్చింది. ఆడియన్స్ లో తనూజని ఇష్టపడే వారు ఉన్నారు. ఆమె టాస్క్ ఆడే విధానం ఇంకా ఫైటింగ్ అంతా ఆడియన్స్ కి నచ్చేసింది.అనూహ్యంగా నాలుగో స్థానానికి తనూజ.. ఐతే ఈ వారం హౌస్ లో లీడర్ బోర్డ్ పాయింట్స్ టాస్క్ ఇచ్చాడు బిగ్ బాస్. అందులో అనూహ్యంగా తనూజ నాలుగో స్థానానికి పడిపోయింది. ఆల్రెడీ టికెట్ టు ఫినాలే టాస్క్ గెలిచిన కళ్యాణ్ ఈ టాస్క్ లు ఆడాల్సిన అవసరం లేకుండా అయ్యింది. ఈ క్రమంలో హౌస్ లో ఉన్న మిగతా ఆరుగురు ఈ టాస్క్ లు ఆడుతున్నారు. ఐతే మంగళవారం టాస్క్ లో ఇమ్మాన్యుయెల్, డీమాన్ పవన్ మరోసారి తమ ఆటలో సత్తా చాటారు. ఈ క్రమంలో తనూజ డీమాన్ పవన్ కన్నా చాలా ముందు ఉండగా ఈ టాస్క్ లో ఓడి పోయి లీడర్ బోర్డ్ లో అతని తర్వాత స్థానాన్ని సంపాదించుకుంది. సో లీడర్ బోర్డ్ లో టాప్ 2గా ఇమ్మాన్యుయెల్, డీమాన్ పవన్ ఉన్నారు. వారిద్దరికి కూడా బయట నుంచి వచ్చిన ఆడియన్స్ తో డిస్కస్ చేసే ఛాన్స్ వచ్చింది. ఆడియన్స్ ఇలా హౌస్ లోకి వెళ్లి బిగ్ బాస్ కంటెస్టెంట్స్ తో మాట్లాడటం కూడా ఈ సీజన్ లోనే జరిగింది. బిగ్ బాస్ సీజన్ 9లో ట్విస్టులు.. బిగ్ బాస్ సీజన్ 9లో ఈ ట్విస్టులు ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తున్నాయి. సీజన్ 9లో తనూజ టాప్ 1 గా నిలుస్తుంది. దాదాపు టైటిల్ ఆమే గెలుస్తుందని ఆమె ఫ్యాన్స్ చెబుతుండగా లీడర్ బోర్డ్ టాస్క్ లో తనూజ డీమాన్ పవన్ తర్వాత స్థానం పొందడం ఆడియన్స్ కి షాక్ ఇచ్చింది. ఇలానే కొనసాగితే టాప్ 5లో కూడా డీమాన్ పవన్ తనూజ మధ్య గట్టి ఫైట్ ఏర్పడే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.



# అమ్మ మాట నిజమైంది.. భర్త విషయంలో పూర్ణ కన్నీళ్లు!

: ప్రముఖ నటి పూర్ణ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. మలయాళీ ముద్దుగుమ్మ అయినప్పటికీ తన అందంతో, నటనతో తెలుగు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. పూర్ణ అసలు పేరు షామ్నా కాసిం. రవిబాబు స్వీయ దర్శకత్వంలో వచ్చిన హారర్ మూవీ అవును చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను అలరించిన ఈమె.. అల్లరి నరేష్ హీరోగా వచ్చిన సీమటపాకాయ్ సినిమాతో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆ తర్వాత పలువురు హీరోల సరసన నటించిన పూర్ణ.. అవకాశాలు తగ్గడంతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తన కెరీర్ ను మార్చుకుంది. అలా అఖండ, దృశ్యం 2 వంటి చిత్రాలలో తనదైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకవైపు నటిగానే కాకుండా మరొకవైపు బుల్లితెర డాన్స్ షోలలో జడ్జిగా కూడా కనిపించి, బుల్లితెర ప్రేక్షకులను కూడా పలకరించింది. కెరియర్ పీక్స్ లో కొనసాగుతున్న సమయంలోనే దుబాయ్ కి చెందిన జేబీఎస్ గ్రూప్ కంపెనీ ఫౌండర్ షనిద్ అసిఫ్ అలీతో 2022 అక్టోబర్ 25న ఏడు అడుగులు వేసింది. వివాహం అనంతరం పండంటి కొడుకుకు జన్మనిచ్చింది పూర్ణ. కొడుకు ఆలనా పాలన చూసుకోవడానికి కొంతకాలం ఇండస్ట్రీకి దూరమైన ఈమె.. మళ్లీ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్లో వచ్చిన గుంటూరు కారం అనే సినిమాలో "కుర్చీ మడతపెట్టి" అనే స్పెషల్ సాంగ్ ద్వారా రీఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు అడపా దడపా సినిమాలలో నటిస్తున్న పూర్ణ తాజాగా తన జీవితంలో ఈరోజు మర్చిపోలేనిది అని, తన తల్లి చెప్పిన మాట నిజమయింది అని అల్లా తనకెప్పుడూ తోడుగా ఉన్నాడు అనడానికి ఇదే నిదర్శనం అంటూ ఇన్స్టాగ్రామ్ ద్వారా ఒక సుదీర్ఘ పోస్ట్ తో పాటు కొన్ని ఫోటోలను కూడా పంచుకుంది. అసలు విషయంలోకి వెళ్తే.. పూర్ణ శాస్త్రీయ నృత్యకారిణి అన్న విషయం అందరికీ తెలిసిందే. ఇండస్ట్రీలోకి రాకముందు "సూపర్ డాన్సర్" అనే డాన్స్ కాంపిటీషన్లో పాల్గొని సోషల్ మీడియాలో భారీ పాపులారిటీ అందుకుంది. ఆ తర్వాత నటిగా అడుగుపెట్టిన ఈమె.. ఇక ఎక్కడ నృత్య ప్రదర్శన ఇవ్వలేదు. కానీ ఇప్పుడు చాలా ఏళ్ల తర్వాత తన డాన్స్ పెర్ఫార్మెన్స్ తో అందరినీ ఆశ్చర్యపరిచింది. అందుకు సంబంధించిన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేస్తూ ఒక ఎమోషనల్ క్యాప్షన్ పంచుకుంది పూర్ణ. "నేను ఎప్పుడూ కూడా ఊహించలేదు. మా అమ్మ కృషి, అంకితభావం కారణంగానే నేను ఒక నృత్యకారిణిగా మారగలిగాను. ఆమె బలం, మద్దతు ఎల్లప్పుడూ నాకు పునాదిగా నిలిచాయి. నేను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు నా తల్లిలాగే నా నృత్యానికి మద్దతు ఇచ్చే భాగస్వామిని కనుగొనమని అల్లాని ప్రార్థించాను. మా అమ్మ నువ్వు కోరుకున్న కలలు నెరవేరేలా చూసే వ్యక్తి నీకు భర్తగా రావాలని ఆశీర్వదించింది. అటు అమ్మ కల , నా కల రెండింటిని భగవంతుడిని నిజం చేశారు. నా భర్త ఒక సనాతన కుటుంబం నుండి వచ్చినప్పటికీ నాకు మద్దతుగా నిలిచారు. ఆయన నా పక్కన ఉన్నందుకు నేను ఎంత ధన్యురాలినో మాటల్లో చెప్పలేను. కులం, నేపథ్యం తేడాల గురించి కాదు మనిషిగా ఉండడం.. ఒకరి పట్ల ఒకరు ప్రేమ గౌరవం చూపించడం.. అతని మంచి మనసుకు ప్రతీకగా నిలుస్తోంది" అంటూ తన భర్త యొక్క మంచి మనసును గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ కామెంట్స్ చేసింది పూర్ణ. ఇక ప్రస్తుతం పూర్ణ చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**